




# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

- ప్రశ్న :- ప్రపంచంలోని సుఖదుఃఖాలకు **కారణం** - కర్మా? సృష్టి కర్తా?

  సమాధానం :- ప్రపంచాన్ని ఎవడు **గుర్తిస్తున్నాడో** వాడే సృష్టికర్త.

  సుఖదుఃఖాలను ఎవడు గుర్తిస్తున్నాడో **వాడే** వాటికి కారణం.

- సద్గురువు :- ఏం పుస్తకం **చదువు**తున్నావు?

  సమాధానం :- బాబా చరిత్ర

  సద్గురువు :- చదువబడే దాని కంటే - చదివేవాడే **ముఖ్యం** అన్న విషయాన్ని **జ్ఞప్తిలో** ఉంచుకుని చదువు.

- ప్రశ్న :- సకల సృష్టి, స్థితి, లయములకు **కారణం** ఆదిశక్తియా?

  సమాధానం :- శక్తికి స్వతహాగా ఉనికి లేదు. **శక్తుడే** (ఆత్మ) కారణం.

- ప్రశ్న :- జీవన్ముక్తి అంటే?

  సమాధానం :- జీవిత రూపం గా ఉన్నది **బ్రహ్మమే** అని తెలిసి జీవించడమే జీవన్ముక్తి.

- ప్రశ్న :- సృష్టి మూలాన్ని మనిషి **ఎందుకు** కనుగొన లేకపోతున్నాడు?

  సమాధానం :- ఆ మూలం "**తానే**" కాబట్టి.

- ప్రశ్న :- ఈ కలియుగంలో **ఎలా** ఉండాలి?

  సమాధానం :- **సాక్షిగా**...